


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

బుధవారం 08 అక్టోబర్ 2025 పేజీలు 05


2వ సాధారణ పంచాయతీ ఎన్నికలు

## జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలి

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**
2వ సాధారణ పంచాయతీ ఎన్నికలలో భాగంగా జిల్లాలో జెడ్‌పిటిసి,ఎంపిటిసి ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో డి.సి.పి. ఎ.భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్‌లతో కలిసి రిటర్నింగ్ అధికారులతో ఎన్నికల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణ జిల్లాలో పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. మండల, జిల్లా ప్రజా పరిషత్ ఎన్నికలను 2విడతలలో నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలో 16 జెడ్ పి టి సి,129 ఎంపిటిసి స్థానాలకు ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. ( మిగితా...2లో )

## సరిహద్దులలో అక్రమ రవాణాను అరికట్టాలి

**- సాయంత్రం సమయంలో వాహనాల తనిఖీ చేస్తూ ఉండాలి- క్రమం తప్పకుండా రౌడీ షీటర్లను, హిస్టరీ షీటర్లను తనిఖీ చేయాలి- మండల పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పర్యవేక్షించాలి- గంజాయి మాదకద్రవ్యాల రవాణా పండించడం పూర్తిగా రూపుమాపలి- తాంసి పోలీస్ స్టేషన్ను ఆకస్మికంగా పరిశీలించిన ఎస్పీ అఖిల్ మహాజన్**

2లో

## ఆవుల అక్రమ రవానను అడ్డుకున్న పోలీసులు

**చింతలమానేపల్లి, అక్టోబర్ 7, సూర్య మేజర్ న్యూస్**
మండలం గూడెం చెక్పోస్ట్ వద్ద పోలీసులు ఆవులను అక్రమంగా తరలిస్తున్న ఐచర్ వ్యాన్ను అదుపులోకి తీసుకున్నారు. మహారాష్ట్ర నుండి మంగళవారం ఆవులను రవాణా చేస్తున్న చంద్రయానగుట్టకు చెందిన షకీల్, డ్రైవర్ ఇర్ఫాన్లను పోలీసులు పట్టుకున్నారు. వ్యాన్లో మొత్తం 27 ఆవులు ఉండగా, వాటిలో ఒకటి మృతదేహంగా కనుగొనబడింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



భూ భారతి దరఖాస్తులను

## త్వరగా పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్,అక్టోబర్07,సూర్య మేజర్ న్యూస్**
భూ భారతి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ఈ నెల చివరి వారంలోగా పరిశీలించి నివేదికలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో తహసిల్దార్‌లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆదేశించారు.ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న భూ భారతి కార్యక్రమం ద్వారా రైతులు, దరఖాస్తుదారుల సమస్యలను పరిష్కరించే దిశగా,దరఖాస్తుల పరిశీలన లో అలసత్వం వహించకుండా వేగంగా ముందుకు సాగాలని, ఆయా మాడ్యూల్ లో వచ్చిన దరఖాస్తులు ఎన్ని వచ్చాయి, ఎన్ని పరిష్కారం, ఎన్ని పెండింగ్, నోటీసులు ఇచ్చిన వాటి క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ, తదితర వాటిపై ఆరా తీసి గడువులోగా పరిశీలన ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు.ఆయా తహసీల్దార్ల వద్ద పెండింగ్ ఉన్న వివరాల తీరును ఆరాతీసి వాటి పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సాదాబైనామా,పిఓటీలకు సంబంధించిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలన ప్రక్రియ జరపాలని, వెంట వెంట నే నోటీసులు జారీ చేస్తూ క్షేత్ర స్థాయిలో వెరిఫికేషన్ నిర్వహించాలని, రోజువారీగా దరఖాస్తుల పరిశీలనను పర్యవేక్షిస్తూ వేగవంతంగా పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో పని చేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఇప్పటివరకు భూ భారతి కింద వచ్చిన దరఖాస్తుల పురోగతి పై సమీక్షించి నోటీసులు జనరెట్ చేసి సర్వే చేసిన వివరాలను అడిగి తెలుసుకొని ఈ ప్రక్రియ ను రెండు టీములుగా ఏర్పాటు చేసి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, రాజేశ్వర్, సబ్ కలెక్టర్ యువరాజ్, ట్రైనీ కలెక్టర్ సలోని, తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసుల ఆరాధ్య దైవం కుమ్రంభీమ్

## స్ఫూర్తితో ముందుకు సాగుదాం

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్**
ఆదివాసుల ఆరాధ్య దైవం,అమరజీవి కుమ్రంభీమ్ స్ఫూర్తితో ముందుకు సాగుదామని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. మంగళవారం జిల్లాలోని కెరమెరి మండలం జోడెన్ ఘాట్ లో ఆదివాసుల ఆరాధ్య దైవం కుమ్రంభీమ్ 85వ వర్ధంతిని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా ఎస్.పి.కాంతిలాల్ సుభాష్ పాటిల్, ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా,జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి,జిల్లా అటవీ అధికారి నీరజ్ కుమార్,అదనపు ఎస్.పి. చిత్తరంజన్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు,డిప్యూటీ కలెక్టర్ జాస్తిన్ జోల్, జిల్లా గిరిజనాభివద్ధి అధికారి రమాదేవి, కుమ్రంభీమ్ మనుమడు కుమ్రం సోనే రావు, ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి హాజరయ్యారు.గిరిజన సంప్రదాయబద్ధంగా జండా వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి కుమ్రంభీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి సమాధి వద్ద (మిగితా..2లో )



## కోతుల దాడిలో చిన్నారికి గాయాలు



**కడెం,అక్టోబర్7,సూర్య మేజర్ న్యూస్ :**
కడెం మండల కేంద్రానికి చెందిన షేక్ రఫిక్ కుమార్తె షేక్ రిబా (2)పై కోతులు దాడి చేశాయి.షేక్ రిబా ఇంటివద్ద అడుకుంటుండగా ఒక్కసారిగా కోతుల గుంపు తన పై దాడి చేయగ రిబా చేతికి గాయాలయ్యాయి. ధీంతో చిన్నారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. కోతుల బెదడను అరికట్టాలని ఇటీవలే గ్రామ మహిళాలు మండల అధికారులకు వినతి పత్రాలు సైతం సమర్పించారు. ఇప్పటికైనా కోతుల బెదడను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ఆధునిక సాంకేతిక వృత్తి విద్యను

## సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**జన్నారం,అక్టోబర్ 7, సూర్య మేజర్ న్యూస్ :**
ప్రభుత్వం అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా విద్యార్థులకు అందిస్తున్న అధునాతన సాంకేతిక వృత్తి విద్యను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని జన్నారం మండల కేంద్రంలో గల అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్‌ను ఆకస్మికంగా సందర్శించి రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సాంకేతిక వృత్తి విద్య కోర్సులను సద్వినియోగం చేసుకొని అభ్యర్థులు స్వయం ఉపాధి పొందాలని తెలిపారు. నేటి పోటీ ప్రపంచానికి అనుగుణంగా ఈ కేంద్రాలలో వృత్తి విద్య కోర్సులను అందించడం జరుగుతుందని తెలిపారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి ఇంటర్మీడియట్ కొరకు అదనంగా నిర్మిస్తున్న గదుల నిర్మాణ పనులను పరిశీలించి పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ విద్య సంస్థలను బలోపేతం చేస్తూ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించడంతో పాటు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల ద్వారా నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం దండేపల్లి మండలం లింగాపూర్ గ్రామంలో గల రామ్ లక్ష్మణ్ రైస్ మిల్లును సందర్శించి రైస్ మిల్లుకు కేటాయించిన సి.ఎం.ఆర్. లక్ష్యాల పురోగతిని పరిశీలించారు. రైస్ మిల్లులకు కేటాయించిన సి.ఎం.ఆర్. లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలని, సంబంధిత శాఖల అధికారులు రైస్ మిల్లుల నిర్వాహకుల సమన్వయంతో లక్ష్యసాధనకు కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
బుధవారం 08 అక్టోబర్ 2025

# 2వ సాధారణ పంచాయతీ ఎన్నికలు జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలి

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**



**మొదటి పేజీ తరువాయి..**

ఈ నెల 9వ తేదీ ఉదయం 10.30 గంటల నుండి 11వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు మొదటి విడత ఎన్నికలకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, 12వ తేదీన నామినేషన్ల పరిశీలన, చెల్లుబాటయ్యే నామినేటెడ్ అభ్యర్థుల జాబితా, 13వ తేదీన అప్పీళ్ల స్వీకరణ, 14వ తేదీన అప్పీళ్ల పరిష్కరణ, 15వ తేదీన మధ్యాహ్నం 3 గంటల వరకు అభ్యర్థిత్వం ఉపసంహరణ, 3 గంటల తరువాత పోటీ చేయు అభ్యర్థుల జాబితా ప్రచురణ, 23వ తేదీన పోలింగ్, నవంబర్ 11వ తేదీన ఓట్ల లెక్కింపు జరుగుతాయని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియలో నిబంధనలను పాటించాలని, రిటర్నింగ్ అధికారులు నామినేషన్ ఫారములు, రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని, నామినేషన్ చివరి తేదీ 5 గంటలలోగా కార్యాలయాలలో ఉన్న అభ్యర్థులకు టోకెన్లు అందించి వారి నుండి నామినేషన్లు స్వీకరించాలని తెలిపారు. ఎన్నికలలో ప్రచార ప్రక్రియకు సంబంధించిన అంశాల ధరల పట్టికను అభ్యర్థులకు అందించాలని, వాహనాలు, సభలు, సమావేశాలకు సంబంధించిన అనుమతులు నిబంధనలకు లోబడి నిర్ణీత గడువులోగా జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అర్హత గల అభ్యర్థులకు ఎన్నికల గుర్తులు కేటాయించే సమయంలో జాగ్రత్త వహించాలని, సి.సి. కెమెరాలు, గోడ గడియారాలు, ఓటర్ల జాబితా నిర్వహణ సక్రమంగా ఉండాలని, నామినేషన్ల సమయంలో వీడియోగ్రఫీ ఖచ్చితంగా ఉండాలని తెలిపారు. నామినేషన్ సమయంలో అభ్యర్థులు సమర్పించవలసిన అఫిడవిట్లు, ధ్రువపత్రాలు, అభ్యర్థుల క్రిమినల్ రికార్డు వివరాలు, ఇతర ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. నామినేషన్ ప్రక్రియలో ఫారం 2, 5, 6, 9, ఇతర సంబంధిత ఫారములు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. నామినేషన్ల పరిశీలనలో పారదర్శకంగా వ్యవహరించాలని, అభ్యర్థులకు సంబంధించిన ప్రతి అంశాన్ని నిబంధనలకు లోబడి పరిశీలించాలని తెలిపారు. 1995 సంవత్సరం తర్వాత ఇద్దరు పిల్లల కంటే ఎక్కువ సంతానం కలిగిన అభ్యర్థులు పోటీకి అనర్హులని తెలిపారు. పార్టీలకు, స్వతంత్ర అభ్యర్థులకు సంబంధించిన ఏజెంట్లకు గుర్తింపు కార్డుల జారీలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జిల్లాలో జరగనున్న ఎన్నికలలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సమర్థవంతంగా నిర్వహించాలని, నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ ఎన్నికలు సజావుగా జరిగేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఆదివాసుల ఆరాధ్య దైవం కుమ్రంభీమ్ స్ఫూర్తితో

# ముందుకు సాగుదాం

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**

**మొదటి పేజీ తరువాయి...**

నివాళులు అర్పించారు. గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కుమ్రంభీమ్ మనుమడు కుమ్రం సోనే రావు దంపతులకు నూతన వస్త్రాలు అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జల్ జంగల్ జమీన్ నినాదంతో



గిరిజనుల అభివృద్ధికి, గిరిజనుల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు ఆదివాసీల ఆరాధ్య దైవం కుమ్రంభీమ్ అని అన్నారు. భీమ్ స్ఫూర్తితో జిల్లా అభివృద్ధి, ప్రజల సంక్షేమంలో ముందుకు సాగుదామని తెలిపారు. కుమ్రంభీమ్ వర్ధంతి సందర్భంగా జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలకు సెలవు ప్రకటించడం జరిగిందని తెలిపారు. కుమ్రంభీమ్ వర్ధంతి కార్యక్రమానికి వచ్చేందుకు హట్టి నుండి జోడెన్ ఘాట్ వరకు ఉచితంగా ప్రయాణించేందుకు బస్సులు నడిపించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, గిరిజన సంఘాల ప్రతినిధులు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# గోలేటి గ్రామం క్రీడలకు పుట్టినిల్లు

**- జనరల్ మేనేజర్ విజయ భాస్కర్ రెడ్డి**

**బెల్లంపల్లి, అక్టోబర్ 07, సూర్య మేజర్ న్యూస్:**

జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులున్న గోలేటి గ్రామం క్రీడలకు పుట్టినిల్లు అని బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఎం. విజయ భాస్కర్ రెడ్డి అన్నారు. మంగళవారం గోలేటిలోని సిఈఆర్ క్లబ్ ఆవరణలో (డబ్ల్యూపిఎస్ అండ్ జిఏ) 92వ వార్షిక క్రీడా పోటీల్లో భాగంగా కంపనీ స్థాయి క్యారం, చెస్




పోటీలను జనరల్ మేనేజర్ విజయ భాస్కర్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ఒలంపిక్ పతాకాన్ని ఆవిష్కరించి కోల్ ఇండియా స్థాయిలో పతకాలు సాధించిన ఉద్యోగ క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల సంక్షేమం కోసం చేపట్టే కార్యక్రమాలు మరే సంస్థలో లేవన్నారు. యాజమాన్యం క్రీడాకారులను ఎల్లవేళలా ప్రోత్సహిస్తుందన్నారు. ఉద్యోగ క్రీడాకారులు అవకాశాలను అందిపుచ్చుకొని కోల్ ఇండియా స్థాయిలో పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకుడు ఎస్ తిరుపతి, ఎస్ఓ టు జిఎం కె. రాజమల్లు, డీజీఎం(ఐఈ) ఉజ్వల్ కుమార్ బెహారా, పర్సనల్ డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి ఎం శ్రీనివాస్, సీనియర్ పర్సనల్ అధికారి డి.ప్రశాంత్, సీనియర్ స్పోర్ట్స్ సూపర్వైజర్ జాన్ వెస్లీ, స్పోర్ట్స్ సుపర్వైసేర్ అశోక్,స్పోర్ట్స్ కోఅర్డినేటర్ అన్వేష్,జనరల్ క్యాప్టెన్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# సరిహద్దులలో

## అక్రమ రవాణాను అరికట్టాలి

**- సాయంత్రం సమయంలో వాహనాల తనిఖీ చేస్తూ ఉండాలి**
**- క్రమం తప్పకుండా రౌడీ షీటర్లను, హిస్టరీ షీటర్లను తనిఖీ చేయాలి**
**- మండల పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పర్యవేక్షించాలి**
**- గంజాయి మాదకద్రవ్యాల రవాణా పండించడం పూర్తిగా రూపుమాపలి**
**- తాంసి పోలీస్ స్టేషన్ను ఆకస్మికంగా పరిశీలించిన ఎస్పీ అఖిల్ మహాజన్**



**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్**

ఎన్నికల సమీపిస్తున్న వేళ మండలాలలో గ్రామ స్థాయిలో ప్రజలతో మంచి సత్సంబంధాలను ఏర్పరచుకొని ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరిగేలా తగిన కార్యచరణను రూపొందించి, అవలంబించారని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలియజేశారు. ఈరోజు సాయంత్రం తాంసి పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ ఆకస్మికంగా పరిశీలించడం జరిగింది. మొదటగా స్టేషన్ పరిసరాలను పరిశీలించి పరిశుభ్రతతో ఉంచుకోవాలని సూచించారు. సిబ్బందితో మాట్లాడుతూ రానున్నది ఎన్నికల సమయం పూర్తి సంసిద్ధంగా ఉండాలని, గ్రామాలను సందర్శిస్తూ విపిఓ విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని, గ్రామాలలో జరుగు అసాంఘిక కార్యకలాపాల పట్ల, సామాజిక కార్యకలాపాల పట్ల పూర్తి సమాచారం రాబట్టేలా పటిష్టమైన సమాచార వ్యవస్థను నిర్మాణం చేసుకోవాలని సూచించారు. గ్రామాలను సందర్శిస్తూ గ్రామాలలో ప్రజలకు గంజాయి మాదకద్రవ్యాలు సైబర్ క్రైమ్ చైల్డ్ మ్యారేజ్ విమెన్ హరాస్మెంట్ లాంటి వాటిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి చైతన్యవరచాలని సూచించారు. ముఖ్యంగా యువతకు చదువు కు ఉన్న ప్రాధాన్యతను తెలియజేసి ఉన్నత లక్ష్యాలను అభ్యసించేలా ప్రోత్సహించాలని తెలిపారు. సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ బాధితుల సమస్యలను పరిష్కరించే దిశగా వెంటనే సిబ్బంది కేటాయించి బాధితులలో పోలీసుల పట్ల నమ్మకాన్ని పెంపొందించే దిశగా కృషి చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న వాహనాలను పరిశీలించి వాటి స్థితిగతులపై అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించి ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఉండాలని ఎలాంటి పెండెన్సీ లేకుండా చూడాలని సూచించారు. ప్రతిరోజు సాయంత్రం సమయంలో వాహనాల తనిఖీ చేస్తూ ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా ఓపెన్ డ్రింకింగ్ జరగకుండా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సూచించారు. విధులలో క్రమశిక్షణ సమయపాలన



తప్పనిసరిగా ఉండాలని సూచించారు. ఎవరికి కేటాయించిన విధులు వారు సక్రమంగా నిర్వర్తించాలన్నారు. ప్రతిరోజు రోల్ కాల్ మరియు ప్రతి శనివారం పోలీస్ పరేడ్ నిర్వహిస్తూ ఉండాలని సూచించారు. పోలీస్ స్టేషన్ లో నమోదైన ప్రతి ఒక్క కేసును క్షుణ్ణంగా పరిశీలిస్తూ నిందితులకు శిక్షలు పడేవిధంగా దర్యాప్తు చేపట్టాలని సూచించారు. మండలం మహారాష్ట్రతో సరిహద్దుతో ఉన్నందున అక్రమంగా ఎన్నికలలో ప్రభావితం చేసే విధంగా డబ్బు మద్యం మరియు బహుమతులు రవాణా కాకుండా నిఘా ఏర్పాటు చేసి కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, రూరల్ సీఐ కె ఫణిదర్, తాంసి ఎస్ఐ ఎస్ జీవన్ రెడ్డి, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గిన్నిస్ వరల్డ్ రికార్డ్ అటెంప్ట్‌లో పాల్గొన్న నస్పూర్ వాసి

**నస్పూర్,సూర్య మేజర్ న్యూస్ :**

చెన్నై తాంబరం కాలేజీలో వరల్డ్ కరాటే మార్షల్ అసోసియేషన్ (డబ్ల్యు.కె.ఏం.ఎ) వారు నిర్వహించిన గిన్నిస్ వరల్డ్ రికార్డ్ అటెంప్ట్ లో లార్జెస్ట్ కరాటే డిస్ప్లే ప్రోగ్రామ్ నందు మంచిర్యాల డిస్ట్రిక్ట్ నస్పూర్‌కి చెందిన ముడుమాల సాయి బ్రహ్మేశ్వర్ తండ్రి వేణుగోపాల్ పాల్గొని గిన్నిస్ వరల్డ్ రికార్డ్ మెడల్ సాధించడం జరిగింది దీనికి సంబంధించిన అఫిషియల్ అటెంప్ట్ సర్టిఫికెట్స్ లండన్ నుంచి మూడు వారాలలో అందిస్తామని నిర్వహుకులు చెప్పడం జరిగింది ,ఈ ప్రోగ్రామ్‌లో 872 మంది కరాటే విద్యార్థులు వివిధ రాష్ట్రాల నుంచి పాల్గొనడం జరిగిందనీ శ్రీ చైతన్య డిఫెన్స్ కాలేజ్‌లో ఇంటర్ సెకండియర్ చదువుతున్నాడు కరీంనగర్ కరాటే మాస్టర్ గుంటి అనిల్ కుమార్ ( గిన్నిస్ వరల్డ్ రికార్డ్ హోల్డర్)తెలుపడం జరిగింది.



## ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో గిరిజన ఆరాధ్య దైవం కొమురం భీమ్ వర్ధంతి

**ఉట్నూర్ సూర్య మేజర్ న్యూస్ :**



ఉట్నూర్ ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో సిబ్బంది తో కలిసిడా. మహేందర్ ఆర్ఎంఓ. కొమురం భీమ్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళు లు అర్పించి,జల్, జమీన్, జంగల్ నినాదంతో గిరిజనుల హక్కుల కోసం పోరాటం చేసిన కొమురం భీమ్ స్ఫూర్తితో యువత ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని. ఈ ఆసుపత్రికి వచ్చె ఆదివాసీ గిరిజన రోగులకు నాణ్యమైన చికిత్స అందించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో డా.రత్నమాల, డా. కపిల్ నాయక్, డా. కృష్ణ వేణి, డా.బిందు ప్రియ, డా. కావ్య, డా.భారతీ ,ఫాతిమా రాణి, కుసుమ,సాజిద్ అలీ, సుభాష్ మరియు ఇతర ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
బుధవారం 08 అక్టోబర్ 2025

## ఇరిగేషన్ శాఖ ఉద్యోగుల సమస్యలపై వినతి

**మంచిర్యాల టౌన్, సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర నీటి పారుదల,ఆయకట్ట అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రశాంత్ జీవన్ పాటిల్ మంగళవారం మంచిర్యాల జిల్లాకు విచ్చేసిన సందర్భంగా టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛంతో శుభాకాంక్షలు



తెలిపారు. ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రశాంత్ తో ఇరిగేషన్‌శాఖ ఉద్యోగుల సమస్యలపై గడియారం శ్రీహరి, ఉద్యోగులు చెర్చించారు. ఉద్యోగుల సమస్యలపై ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రశాంత్ జీవన్ పాటిల్ సానుకూలంగా స్పందిస్తూ, ఇరిగేషన్ శాఖ ఉద్యోగుల సమస్యలను త్వరలోనే పరిష్కారం చేస్తామని తెలిపారు. ప్రిన్సిపల్ సెక్రెటరీ కి జిల్లా టీఎన్జీవో తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ చీఫ్ ఇంజనీర్ సత్యరాజ్ చంద్ర, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విష్ణు, రాము డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కుమార్ డిసి జి. వెంకటరమణ టీఎన్జీవో మంచిర్యాల జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు, ఉపాధ్యక్షులు శివప్రసాద్, టీఎన్జీవో మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్, జిల్లా కార్యవర్గ సభ్యులు రోశయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాల్మీకి జయంతి ఉత్సవాలు

**శ్రీరాంపూర్, సూర్య మేజర్ న్యూస్**

శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ కార్యాలయంలో వాల్మీకి జయంతి సందర్భంగా మంగళవారం వాల్మీకి జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. వాల్మికి చిత్రపటానికి ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ వాల్మీకిని సంస్కృత భాషకు ఆదికవి అని, వాల్మీకి శ్లోకమనే ప్రక్రియను కనుగొన్నారని, వాల్మీకి సంస్కృత సాహిత్యంలో గొప్ప కవి అని, రామాయణాన్ని వ్రాశారని, ఆదిత్య హృదయము అనెడి సూర్యస్తుతిని, కౌసల్యా సుప్రజా రామ అనెడి సుప్రభాతమును వ్రాసిన వారు వాల్మీకియే అని తెలియజేసారు. అలాగే కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు అనే విధముగా



వాల్మీకి మహా పురుషులయ్యారని, అలాగే సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు వారి ప్రతిభతో పై స్థాయికి వెళ్లడానికి ప్రతి ఒక్కరు ప్రయత్నించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైద, అధికారుల సంఘం శ్రీరాంపూర్ ఏరియా సెక్రటరీ మల్లయ్య, ఏజీఎం ఫైనాన్స్ అధికారి బీభత్స, డీజీఎం పర్సనల్ ఎస్. అనిల్ కుమార్, డీజీఎం సివిల్ ఆనంద్ కుమార్, ఎస్టేట్స్ అధికారులు వరలక్ష్మి, మహేష్, డివైపిఎం రాజేష్, సీనియర్ పిఓ వి. కాంతారావు, అకౌంట్స్ అధికారి పద్మ, సివిల్ ఇంజనీర్ భరత్ భూషణ్, జిఎం కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆధ్వర్యంలో వృత్తి శిక్షణ కోర్సులు

**శ్రీరాంపూర్, సూర్య మేజర్ న్యూస్**

శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో వృత్తి శిక్షణ కోర్సులు నేర్చుకోవడానికి ఆసక్తిగల మహిళల (సింగరేణి ఉద్యోగస్తుల డిపెండెన్స్ మాజీ ఉద్యోగస్తుల డిపెండెన్స్, భూనిర్వాసితుల) నుండి దరఖాస్తులు కోరడమైనది. శ్రీరాంపూర్ పరిసర ప్రాంత వాసులు టైలరింగ్, మగ్గంవర్క్, బ్యూటీషియన్, ఫ్యాషన్ డిజైనింగ్, క్లాత్/ జ్యూట్/ బంజర బ్యాగ్స్ తయారి, కంప్యూటర్ (డి సి ఏ) కోర్సులను నేర్చుకొనుటకు ఆసక్తి గల పైన పేర్కొన్న మహిళల నుండి దరఖాస్తులను కోరడమైనది. దరఖాస్తుదారులు తమ ఆధార్ కార్డు, స్టడీ సర్టిఫికెట్స్, కులం సర్టిఫికెట్, రెండు ఫోటోలతో పాటు పూర్తి వివరాలతో తమ సంబంధిత గని అధికారి ద్వారా తేదీ 15.10.2025 లోగా శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో అందజేయ గలరని కోరడమైనది.

## ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు...

**దస్తురాబాద్, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని దేవునిగూడెం గ్రామంలో రామాయణ గ్రంథ రచయిత శ్రీ వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా వాల్మీకి జెండా ఎగరవేసి జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. జయంతి వేడుకల అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఇందులో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్లేష్, యువజన అధ్యక్షుడు నరేష్, వాల్మీకి బోయ సంఘం గ్రామ అధ్యక్షుడు, వాల్మీకి బోయ కులస్తులు,కాంగ్రెస్ నాయకులు, బీజేపీ నాయకులు యూత్ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## గోలేటి గ్రామం క్రీడలకు పుట్టినిల్లు

**రెబ్బెన, సూర్య మేజర్ న్యూస్**

జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులున్న గోలేటి గ్రామం క్రీడలకు పుట్టినిల్లు అని బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఎం విజయ భాస్కర్ రెడ్డి అన్నారు. మంగళవారం గోలేటిలోని సిఈఆర్ క్లబ్ ఆవరణలో (డబ్ల్యూ పి సి, జి ఏ) 92వ వార్షిక క్రీడా



పోటీల్లో భాగంగా కంపనీ స్థాయి క్యారం, చెస్ పోటీలను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఒలంపిక్ పతాకాన్ని ఆవిష్కరించి కోల్ ఇండియా స్థాయి లో పతకాలు సాధించిన ఉద్యోగ క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సింగరేణి సంస్థ ఉద్యోగుల



సంక్షేమం కోసం చేపట్టే కార్యక్రమాలు మరే సంస్థ లో లేవన్నారు. యాజ మాన్యం క్రీడా కారులను ఎల్లవేళలా ప్రోత్సహిస్తుందన్నారు. ఉద్యోగ క్రీడాకారులు అవకాశాలను అందిపుచ్చుకొని కోల్ ఇండియా స్థాయిలో పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకుడు ఎస్ తిరుపతి, ఎస్ఓ టు జిఎం కె రాజమల్లు, డి జిఎం(ఐఈ) ఉజ్వల్ కుమార్ బెహారా, పర్సనల్ డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి ఎం శ్రీనివాస్, సీనియర్ పర్సనల్ అధికారి డి ప్రశాంత్, సీనియర్ స్పోర్ట్స్ సూపర్వైసేర్ జాన్ వెస్లీ, స్పోర్ట్స్ సుపర్వైసేర్ అశోక్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ అన్వేష్, జనరల్ క్యాప్టెన్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొమురం భీం వర్ధంతి

**ఖానాపూర్ టౌన్, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణ శివారులో గల కొమరం భీమ్ విగ్రహం వద్ద కొమరం భీం వర్ధంతిని బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా నిర్మల్ బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నల్ల రవీందర్ రెడ్డి, ఖానాపూర్ మండల అధ్యక్షులు పుప్పాల ఉపేందర్ లు మాట్లాడినారు. ఆదివాసిల హక్కుల కోసం పోరాటం చేసిన గొప్ప గిరిజన యోధుడు కొమరం భీం అన్నారు. గిరిజనులకు నీరు పైన, అడవి పైన, ఆస్తి పైన హక్కులు కల్పించాలని, జల్,



జంగల్, జమీన్ నినాదంతో నిజాం సర్కార్ పై పోరాడిన వ్యక్తి కొమరం భీం అన్నారు. ప్రతి ఒక్కరూ కొమరం భీమ్ ఆశయ సాధన కొరకు పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కీర్తి మనోజ్, రాష్ట్ర నాయకులు ఆకుల శ్రీనివాస్, జిల్లా నాయకులు గడ్డం రవీందర్, నియోజకవర్గ నాయకులు అంకం మహేందర్, నాయకులు కొండవేని రమేష్, సురేందర్, భూమన్న, నారాయణ, సుధాకర్, మహేష్, కుమార్, రాజేందర్ తదితరులున్నారు.

**వరిలో ఎండాకు తెగులు**

## నివారణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలి

### - మండల వ్యవసాయ అధికారి వినోద్ కుమార్

**సోన్, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని న్యూ వెల్మల్ బొప్పారం గ్రామాలలో వరి పంట పొలాలను మంగళవారం క్షేత్రస్థాయిలో ఏవో వినోద్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా వరి పంటలో బ్యాక్టీరియా ఎండాకు తెగులు ఆశించడాన్ని గమనించినట్లు తెలిపారు. దీని వ్యాప్తిని నివారించడానికి తక్షణమే పొటాష్ చల్లుకోవాలని సూచించాలి. నత్రజని ఎరువుల వాడకం తగ్గించాలని అన్నారు. పంట పొలాలను ఆరబెట్టాలని సూచించారు. దీని నివారణకు ప్లాంటోమైసిన్ 100 గ్రాములు ఒక ఎకరానికి పది రోజుల వ్యవధిలో పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు పెద్దోళ్ల గౌతమ్ రెడ్డి, వేణు, గంగన్న, భోజన్న తదితరులు ఉన్నారు.

## గిరిజన పోరాట ఎదుట కొమురం భీమ్‌కు ఘనంగా నివాళులర్పించిన ఆదివాసి నాయకులు

**నేరడిగొండ, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని ఆదివాసి భవనం వద్ద మంగళవారం ఆదివాసీ పోరాట యోధుడు కొమరం భీమ్ 85 వర్ధంతిని ఘనంగా నిర్వహించి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆదివాసీలు మాట్లాడుతూ ఆదివాసి నాయకుడైన



కొమురం భీం జల్ జంగల్ జమీన్ నినాదంతో పోరాడి తన జాతి కోసం ప్రాణాలను లెక్కచేయకుండా పోరాడిన వీరుడని ఆదివాసి నాయకుడు కొనియాడారు. నైజాం సర్కార్ అరాచకాలకు వ్యతిరేకంగా పోరాడి ఆదివాసీల ఆత్మస్థైర్యాన్ని నింపారని%ఎ% అన్నారు. ఈ పోరాటంలో జోడేఘాట్ వద్ద నైజాం సర్కారు తూటాలకు ఎదురోడి తన నిలబడి అమరుడైన గొప్ప పోరాట యోధుడు కొమరం భీమ్ అని ఆదివాసి నాయకులు స్మరించుకున్నారు. అలాగే ఆదివాసి తగలలో దొడ్డి దారినచేరిన లంబాడి గిరిజన సుగాలీలను గిరిజన ఎస్టీ జాతి నుండి తొలగించాలని ఆదివాసులు ముక్తకంఠంతో నినధించారు అనంతరం కొమురం భీంకు ఘన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సిడం గంగారం, ఆత్రం సోనే రావు, జుగునక్ సాంబన్న, పెరుమాండ్ల గంగాధర్, కోట్నక్ కోటేశ్వరరావు, ఆత్రం భీమ్రావు, దుర్వారాజు, ఆత్రం లక్ష్మణ్ మందాడి భీమ్రావు, మండాడి కృష్ణ, గిరిజన నాయకులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వివాహిత మృతి

**నెన్నెల, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని గుండ్లసోమారం గ్రామానికి చెందిన జాడి లలిత 42 అనే వివాహిత చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందిండి. ఎస్సై ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం సోమవారం ఇంట్లో ప్రమాదవశాత్తూ లలితకు నిప్పు అంటుకోగా ఆమెను కాపాడబోయిన భర్త రాజన్న కూడా గాయాల పాలయ్యాడు. తీవ్రంగా గాయపడిన లలితను హైదరాబాదు లోని గాంధీ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందింది. రాజన్న మంచిర్యాలలోని పేవేటు ఆసుపత్రిలో చికిత్సపొందుతున్నాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

**క్రికెట్ పోటీలలో గెలుపొందిన డబ్బులతో**

## నిత్యవసర సరుకులు అందజేత

**సారంగాపూర్, సూర్య మేజర్ న్యూస్**

క్రికెట్ పోటీలలో గెలుపొందిన డబ్బులతో గ్రామంలోని ఒక నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకులను అందజేసి మండలంలోని ఆలూర్ గ్రామానికి చెందిన ఆలూర్ కింగ్ టీం సభ్యులు ఉదారతను చాటుకున్నారు.



ఇటీవల గ్రామంలో జరిగిన క్రీడా పోటీలలో తమ జట్టు తృతీయ స్థానంలో నిలిచి బహుమతిని గెలిచిందని, వచ్చిన డబ్బులను దుబారా చేయకుండా మంచి పనికి వినియోగించాలనే సదుద్దేశంతో తృతీయ బహుమతిగా వచ్చిన నగదుతో గ్రామంలోని నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకులను అందజేసినట్లు ఆలూర్ కింగ్ టీం సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, పోశెట్టి, హిమాన్షు, లింగన్న, లోకేష్, ఆలూర్ కింగ్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందించాలి

### - విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించిన టీజీ. ఎన్.పి.డి.సి.ఎల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి

**నిర్మల్ ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్**

ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందివ్వాలని టీజీ. ఎన్.పి.డి.సి.ఎల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి, విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో టీజీ. ఎన్.పి.డి.సి.ఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి, విద్యుత్ శాఖ అధికారులతో, ఆ శాఖపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో విద్యుత్ వినియోగం పై వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో కొత్త విద్యుత్ ఉపకేంద్రాలు, విద్యుత్ లైన్లు అవసరముంటే వెంటనే తమకు ప్రతిపాదనలు పంపాలన్నారు. అటవీ ప్రాంతాల్లో నూతన విద్యుత్ కేంద్రాల నిర్మాణం, విద్యుత్ స్థంబాల స్థాపన, తదితర నిర్మాణాల విషయంలో అటవీ అనుమతులు వీలైనంత త్వరగా పొందాలన్నారు. అటవీ అధికారులతో సమన్వయ పరుచుకోవాలని సూచించారు. నిర్మాణాలకు సంబంధించి వ్యయ అంచనాలు సిద్ధం చేసి నివేదికలు పంపాలన్నారు. నిర్మాణాలకు అవసరమైన స్థల సేకరణ వేగవంతంగా పూర్తి చేసుకోవాలని పేర్కొన్నారు. అవసరమైన చోట్ల మరమ్మత్తులు చేపట్టాలన్నారు. రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకొని, రైతాంగానికి, గృహ వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా ఉండేలా ఇప్పటి నుంచే ప్రాణాలకలు సిద్ధం చేసుకోవాలన్నారు. పంట కోతలు పూర్తవ్వగానే అవసరమైన చోట పంట పొలాల్లో నూతన విద్యుత్ లైన్లు, మరమత్తులు చేపట్టాలన్నారు. ప్రజలకు, రైతాంగానికి అనవసర కోతలు లేకుండా, నాణ్యమైన విద్యుత్ అందించాలన్నారు. విద్యుత్ మరమ్మత్తులు, విధులు నిర్వహించే సిబ్బంది తప్పనిసరిగా భద్రతా పరికరాలు ధరించాలని తెలిపారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల ఆశయాలు మనందరికీ స్ఫూర్తిదాయకం

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,అక్టోబర్ 7, సూర్య మేజర్ న్యూస్ :**

మహనీయుల ఆశయాలు మనందరికీ స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో నిర్వహించిన మహర్షి వాల్మీకి జయంతి, కొమురం భీం వర్ధంతి వేడుకలలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మొహమ్మద్ విలాయత్ అలీ, సంబంధిత శాఖల అధికారులతో కలిసి హాజరై వాల్మీకి, కొమురం భీం చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహనీయుల ఆశయాలు అందరికీ ఆదర్శనీయమని అన్నారు. సత్యం, నీతి, ధర్మం, కర్తవ్యాలను మనకు అందించింది మహర్షి వాల్మీకి రచించిన "రామాయణం" అని,ప్రపంచానికి కర్తవ్య



బోధన చేసిన మహా గ్రంథం అని అన్నారు. సత్యం, నీతి, ధర్మ మార్గాలను రామాయణం ద్వారా భవిష్యత్తు తరాలకు అందించారని, వాల్మీకి బోధనలు న్యాయం, సమానత్వ స్థాపనకు ప్రేరణగా నిలిచాయని అన్నారు. ఆదివాసుల ఆరాధ్య దైవం కొమురం భీమ్ అని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం నిరంకుశ పాలనకు ఎదురు నిలిచి పోరాడిన వీర యోధుడు, ఆదివాసీల ముద్దుబిడ్డ కొమురం భీం అని అన్నారు. కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కెరమరి మండలం జోడేఘాట్ లో జన్మించి ఆదివాసి గిరిజనుల సంక్షేమం కోసం నిజాం నిరంకుశ పాలనను వ్యతిరేకించి వీరోచిత పోరాటం చేశారని, ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. ప్రభుత్వం మహానుభావుల జయంతి, వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని, వారి ఆదర్శాలను భావితరాలకు స్ఫూర్తిగా అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## కొమురం భీం త్యాగం గిరిజన గౌరవానికి చిహ్నం

**సిరికొండ అక్టోబర్ 7 సూర్య మేజర్ న్యూస్**

సిరికొండ మండలం రాయిగూడ గ్రామం మంగళవారం జ్ఞాపకాల నిండిన వాతావరణంలో మునిగిపోయింది. ఆదివాసీ సమాజ గౌరవం కోసం అలుపెరగని పోరాటం చేసి ప్రాణత్యాగం చేసిన వీరయోధుడు కొమురం భీం



85వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహం వద్ద రాష్ట్ర ఎస్సి, ఎస్టీ కమిషన్ సభ్యురాలు కుస్రం నీలాదేవి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జల, జంగల్, జమీన్ నినాదం ఇచ్చి గిరిజనుల హక్కుల కోసం పోరాడిన కొమురం భీం త్యాగాన్ని ప్రతి తరానికి పరిచయం చేయడం మనందరి బాధ్యత అని నీలాదేవి పేర్కొన్నారు.కొమురం భీం స్వప్నం నెరవేర్చాలంటే గిరిజన యువత చదువులో,అభివృద్ధిలో ముందుండాలని, ప్రభుత్వ పథకాల ప్రయోజనం ప్రతి పల్లె గిరిజనుడికి అందేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంద్రం హన్మంతరావు, పటేల్ శ్రీకాంత్, దేవరి సిడం మదన్, మహాజన్, జుగ్నక్ కృష్ణ, పంద్రం భూమన్న, సిడం బాలాజీ, పెందుర్ జంగు బాపు,పెందుర్ లక్ష్మణ్ రావు,సిడం రామేశ్వర్, పెందర్ జకేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

**కడెం, అక్టోబర్ 7,సూర్య మేజర్ న్యూస్ :**



మండలంలోని మొర్రిగూడెం గ్రామంలో వాల్మీకి జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వాల్మీక సంఘం నాయకులు మాట్లాడుతూ, రామాయణ సృష్టికర్త శ్రీ వాల్మీకి మహర్షి అని , యువత ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘ నాయకులు గుజ్జుల సురేష్, తక్కల్ల మహేష్, తాటికొండ శ్రీనివాస్, సాదు సత్తన్న, ఆకుల గంగన్న, కంది వెంకటేష్, మదనరాజు ఆకుల అక్షయ్,తదితరులు ఉన్నారు.

## కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు

### - బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ విజయ భాస్కర్ రెడ్డి

**బెల్లంపల్లి, అక్టోబర్ 07, సూర్య మేజర్ న్యూస్:**

మనిషి పుట్టుక, పెరిగిన వాతావరణం ఎలాంటిదైన కృషి ఉంటే మహనీయులు అవుతారని బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఎం. విజయ భాస్కర్ రెడ్డి అన్నారు. మంగళవారం రోజున జనరల్ మేనేజర్ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన మహర్షి వాల్మీకి జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ వ్యక్తి ఎంచుకున్న లక్ష్యం ఎంత గొప్పది అయిన నిరంతర కృషి తో సాధించవచ్చన్నారు. వాల్మీకి మనకు అందించిన రామాయణం గొప్ప ఇతిహాస కావ్యం అని అన్నారు. ఆదర్శ వ్యక్తులు, కుటుంబం, సమర్ధ పరిపాలన విధానాలను పూర్వమే మనకు అందించిన మహర్షి ని స్మరించుకోవడం సంతోషదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకుడు మారం శ్రీనివాస్, ఎస్ఓ టు జిఎం కె. రాజమల్లు, ఏరియా ఇంజినీర్ కృష్ణ మూర్తి, డీజీఎం(ఐఈ) ఉజ్వల్ కుమార్ బెహారా, పర్సనల్ డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి ఎం. శ్రీనివాస్, సీనియర్ పర్సనల్ అధికారి డి. ప్రశాంత్ అన్ని విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.





# బీజేపీ జిల్లా కమిటీలో

## ముగ్గురు ఖానాపూర్ వాసులకు చోటు

**ఖానాపూర్ ,సూర్య మేజర్ న్యూస్ :**

నిర్మల్ జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా కమిటీ ఎన్నికలను నిర్వహించగా అందులో ఖానాపూర్ కు చెందిన ముగ్గురు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నిర్మల్



జిల్లా బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శిగా నల్ల రవీందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శిగా మదిరె శ్రీనివాస్, పార్టీ జిల్లా ఉపాధ్యక్షునిగా గడ్డం రవీందర్ ఎన్నికైనట్లు బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షులు రితీష్ రాథోడ్ తెలిపారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ, రాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీ పార్టీ నాయకులు విజయ కేతనం ఎగరవేసేలా కృషి చేస్తామన్నారు. కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి స్థానికంగా బీజేపీ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు . ఇందులో పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంబీబీఎస్ సీటు సాధించిన పులిశెట్టి అశ్రుతకు సన్మానం

**జన్నారం, అక్టోబర్ 07, సూర్య మేజర్ న్యూస్ :** జన్నారం మండలం రోటి గూడ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి గౌరవ అధ్యక్షులు పులి శెట్టి నగేష్ – భాగ్యలక్ష్మి దంపతుల కూతురు పులిశెట్టి అశ్రుత ఎంబిబిఎస్ సీటు సాధించిన సందర్భంగా రోటి గూడ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి ఆధ్వర్యంలో మంగళవారం శాలువాతో సన్మానించారు. గల్ఫ్ దేశాల్లో కష్టపడి పనిచేస్తూ తమ పిల్లలకు ఉన్నత విద్య అందించే కార్మిక కుటుంబాలకు ఇదొక గర్వ కారణమని, దీనికి అశ్రుత విజయం గల్ఫ్ కార్మికుల కుటుంబాలకు స్ఫూర్తిదాయకమని సంఘ సభ్యులు అన్నారు. సన్మానించిన వారిలో కమిటీ సభ్యులు సేపూరి గోపాల్, ఉప్పు రాజారెడ్డి, శివ నూరి శ్రీనివాస్, ఉప్పు భూమారెడ్డి, కందుల సత్తయ్య, బర్ల నాగేష్ తదితరులు ఉన్నారు.



## ఘనంగా వాల్మీకి జయంతి ఉత్సవాలు

**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్**

పట్టణంలోని వాల్మీకి నగర్ కాలనీవాసులు వాల్మీకి జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గాలి నర్సింగ్, జెట్టి నారాయణ, ఎల్లుల్ల సునిల్ తదితర కాలనీ వాసులు మాట్లాడుతూ హిందువులందరూ ఆదర్శమూర్తిగా భావించే శ్రీరాముని చరిత్రను ప్రపంచానికి తెలియజేసిన



వాల్మీకి మహర్షి పేరు తమ కాలనీకి పెట్టుకున్నందుకు గర్వంగా ఉందని, ఇకముందు కూడా ప్రతి సంవత్సరం వాల్మీకి జయంతి మరింత ఘనంగా నిర్వహించ తపెట్టినామని తెలియజేశారు. ఈ రోజు కొమురం భీమ్ వర్ధంతి కూడా ఉన్నందున వాల్మీకి జయంతి మరియు కొమురం భీం వర్ధంతి ఉత్సవాలు నిర్వహించడం జరిగింది.ఎల్లుల్ల అనిల్, చెదల శ్రీనివాస్, సహరే మహేష్,స్వామి, రాజు, ఎల్మెల్వార్ అనిల్, బగన్వార్ హరి, ఠాకూర్ సోనాల్, సాయి, సూరజ్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ నిర్మల్ జిల్లా మీడియా కన్వీనర్ గా బుర్ర రమేష్

**కడెం, అక్టోబర్ 7,సూర్య మేజర్ న్యూస్ :**



భారతీయ జనతా పార్టీ నిర్మల్ జిల్లా మీడియా కన్వీనర్గా కడెం మండలం మాసాయిపేట గ్రామానికి చెందిన బుర్ర రమేష్ గౌడ్ను నియమించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో జిల్లా మీడియా కన్వీనర్ గా ప్రకటించినందుకు జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ కోసం అహర్నిశలు పాటుపడుతున్న రితేష్ రాథోడ్ ఆధ్వర్యంలో రాబోయే స్థానిక సంస్థల సమరంలో బిజెపి జెండా ఎగురవేసేల కృషి చేస్తానన్నారు. అలాగే ఆదిలాబాద్ ఎంపీ గోడెం నగేష్,బిజీ ఎల్పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి,ముధోల్ ఎంఎల్ఏ రామరావు పటేల్లకి కృతజ్ఞతలు తెలిపారు.

# పిసిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కుర్చీలు పంపిణీ

**జన్నారం, అక్టోబర్ 07, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండలం కిష్టాపూర్ గ్రామపంచాయతీ లో గల రెండు అంగన్వాడీ కేంద్రాల విద్యార్థులకు పీసిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 20 కుర్చీలను అందజేశారు. ఈ సందర్భంగా పిసిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముడుగు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా కూర్చుని చదువుకోవడానికి ఈ కుర్చీలు అందజేయడం జరిగిందని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉపాధ్యాయులు వనిత, స్వరూప, స్కూల్ హెచ్ఎం సుధాకర్ నాయక్, లక్ష్మణ్,



సభ్యులు రాగుల శంకర్, చింతల సతీష్ తదితరులు ఉన్నారు.

# ఆర్‌యంపీ డాక్టర్లకు సర్కార్ బిగ్‌షాక్

**శ్రీరాంపూర్, సూర్య మేజర్ న్యూస్**

మెడకు ఉరితాడు పడింది మిత్రమా... అంటే, బిగుసుకున్నప్పుడు చూద్దాం లెండి, అన్నట్టుంది ఆర్‌యంపీ మిత్రుల స్పందన, ఆర్‌యంపి లను ఉపేక్షించకండి అని ప్రభుత్వం నుండి అంతర్గత ఆదేశాలు వచ్చినట్టు వార్తలు వినిపిస్తున్నాయి. వాటి పర్యవసానం మా రాష్టంలోని అన్ని జిల్లాలో త్వరలోనే




కనిపించేలా ఉంది. టీజీఎంసీ కి పూర్తి అధికారం ఉందని, ఇప్పుడు ఆదేశాలు ఏమని వచ్చాయో తెలీదు గాని, వెంటనే జిల్లా వైద్యా రోగ్య శాఖాధికారులకు దిశా నిర్దేశం చేశారని తెలుస్తుంది. విశ్వసనీయ సమాచారం ప్రకారం ఆరోగ్య శాఖలో పని చేసే ప్రతి క్షేత్రస్థాయి ఉద్యోగి మన ఆర్‌యంపీ ల వ్యవహారాలను పరిశీలించి సంబంధిత మెడికల్ ఆఫీసర్ దృష్టికి తీసుకెళ్లేలా ఆదేశించినట్టు తెలుస్తుంది. మరి ఈ అవాంతరం నుండి మనం ఎలా తప్పించుకోవాలి అనే ఆలోచన ఎవరికీ రావట్లేదు, ఈ నిర్లిప్తత చూస్తుంటే ఆర్‌యంపి వైద్యుడు సమాజంలో కనుమరుగై, చరిత్ర పుటల్లో కనిపించడం ఖాయమే అనిపిస్తుంది.

# మహిళలు వ్యాపారంలో ముందుండాలి

**సోన్, సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలో ఈ డి ఐ ఐ, యాక్సించల్ కంపెనీల ఆధ్వర్యంలో అగరువత్తుల తయారీలో శిక్షణ పూర్తి చేసిన మహిళలకు మంగళవారం ఆర్థిక అక్షరాస్యత నిపుణురాలు శైలజ, రిసోర్స్ పర్సన్ లక్ష్మి సర్టిఫికెట్లను



అందజేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ మండల కేంద్రంలో 60 మంది మహిళలకు 26 రోజుల పాటు శిక్షణ ఇచ్చినట్లు వారు తెలిపారు. ట్రైనింగ్ పూర్తి చేసిన ప్రతి మహిళ వ్యాపారాన్ని కొనసాగించాలని కోరారు. మహిళలు వ్యాపారం చేయడంలో ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు కోఆర్డినేటర్ మాస్టర్ ట్రైనర్ అలేఖ్య మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాల్మీకి జయంతి

**నెన్నెల, సూర్య మేజర్ న్యూస్**

ఆది కవి రామాయణ రూపకర్త వాల్మీకి మహర్షి జయంతిని మంగళవారం నేన్నెలా గ్రామ హనుమాన్ ఆలయంలో వాల్మీకి బోయ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ముందుగా వాల్మీకి మహర్షి చిత్ర పటానికి పూలమాల వేసి క్షేరాభిషేకంతో పూజ కార్యక్రమాలు నిర్వహించారు.



అనంతరం అనంతరం వారు మాట్లాడుతూ వాల్మీకి మహర్షి రాసినటువంటి రామాయణం యొక్క విశిష్టతను భవిష్యత్ తరాలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేన్నెల్ గ్రామ పంచాయతీ కార్యదర్శి సురేష్ గ్రామ వాల్మీకి (బోయ) కులస్తులు అబ్బర్ల రాజు, ముస్కె రామ్ -లక్ష్మణ్,మీనుగు చిన్నన్న, బండి రాకేష్, గుజ్జుల బానేష్, గోగు రాజు, అబ్బర్ల శ్రీశైలం, సాయి వెంకటేష్అంజి, పల్ల నరేష్, ముస్కె రాజేష్ సంతోష్బానేష్, పవన్, బోగే గణేష్, తుత్తుర్ల బన్నీ,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న జాన్సన్ నాయక్

**జన్నారం, సూర్య మేజర్ న్యూస్**

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపే ధ్యేయంగా పనిచేయాలి బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి జాన్సన్ నాయక్

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థుల గెలుపే ధ్యేయంగా కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలని ఖనాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్చార్జి బుక్య జాన్సన్ నాయక్ అన్నారు. మంగళవారం జన్నారం మండల కేంద్రంలో గల జ్యోతి గార్డెన్స్ లో జరిగిన కార్యకర్తల సమావేశంలో జాన్సన్ నాయక్ మాట్లాడుతూ ముందుగా ఎంపిటిసి ఎన్నికలు త్వరలో జరగనున్నాయని, ఆయా స్థానాలలో పోటీ చేసే అభ్యర్థులను కార్యకర్తలు సూచించిన వారికే టికెట్ ఇవ్వడం జరుగుతుందని ఇందులో ఎలాంటి అనుమానం లేదన్నారు. పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలని, అలాంటి కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన బాధ్యత తనపై ఉందని అన్నారు. పదవుల కోసం పాకులాడకుండా సీనియర్, జూనియర్ అనుకోకుండా గెలిచే వ్యక్తిని రంగంలో ఉంచడం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండి తెలంగాణ ప్రజలకు ఏమి చేసింది లేదని, రైతులంతా ప్రస్తుత పరిస్థితుల్లో ఆగ్రహంతో ఉన్నారన్నారు. ఎప్పటికప్పుడు కార్యకర్తలు ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను ప్రజలకు వివరించాలన్నారు. ఈ సందర్భంగా ఇటీవల ఉద్యోగ విరమణ పొందిన లౌడియ పున్నం నాయక్ ను బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆయనకు జాన్సన్ నాయక్ గులాబి కండువా కప్పారు. ఈ సమావేశంలో తాజా మాజీ జెడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్, బీఆర్ఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు గుర్రం రాజారాం రెడ్డి, సుల్వ జనార్ధన్, మాజీ మండల అధ్యక్షులు సిటీమల భరత్ కుమార్, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు పేరం శ్రీనివాస్, జిల్లా మండల నాయకులు ఫజల్ ఖాన్, సుతారి వినయ్ కుమార్, జక్కు భూమేష్, మున్వర్ అలీ ఖాన్, బాలసాని శ్రీనివాస్ గౌడ్, కమ్మల విజయ్ ధర్మ, రాగుల శంకర్, రాజు నాయక్, జంగం సంతోష్, జంగం రవి, దుమల్ల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి వేడుకలు

**మందమర్రి, సూర్య మేజర్ న్యూస్**

మూల రామాయణ రచయిత, మహా గాయత్రి వరప్రసాదితుడు, వ్యాకరణ ఛందస్సు కారుడు, సర్వ ప్రజానికానికి మార్గదర్శకుడైన వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు సింగరేణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.




ఏరియాలోని జీఎం కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు రామాయణం మహాకావ్యాన్ని రచించిన ఋషిని గౌరవించటానికి ప్రతి సంవత్సరం



అశ్వయుజ మాసంలోని పౌర్ణమి నాడు వాల్మీకి మహర్షి జయంతిని జరుపు కుంటామని అన్నారు. వాల్మీకి మహర్షి సంస్కృత సాహిత్యంలో ఆదికవి (మొదటి కవి) రామాయణ రచయితగా గౌరవిస్తూ ఆయనను స్మరించుకోవడం జరుగుతుందని, వాల్మీకి చూపిన సన్మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం విజయ ప్రసాద్, ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, సీఎంఓఏఐ అధ్యక్షులు రమేష్, ఇన్చార్జి పర్సనల్ మేనేజర్ ఎండి ఆసిఫ్, సీనియర్ పిఓ సత్యనారాయణ, జిఎం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ సమావేశాలకు హాజరైన తపస్ నాయకులు

**నిర్మల్, సూర్య మేజర్ న్యూస్**

అఖిల భారతీయ రాష్ట్రీయ శైక్షిక్ మహాసంఘ్ (ఎబిఆర్ఎస్ఎం) 9వ జాతీయ సమావేశాలు రాజస్థాన్ రాష్ట్రంలోని జైపూర్ నగరంలో జరిగాయి. దీనికి అనుబంధంగా పనిచేస్తున్న తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) నిర్మల్ జిల్లా ప్రతినిధులు ఈ సమావేశాలకు హాజరయ్యారు. ఈ మహాసభలో



నూతన జాతీయ విద్యా విధానం, ఉత్తమ ఉపాధ్యాయుడు, విలువలతో కూడిన విద్య, పాఠశాలల వికాసం అనే అంశాలపై విస్తృత అయితే జరిగింది. దేశంలోని ప్రతి పాఠశాలలో ఉపాధ్యాయ ఖాళీల భర్తీ చేయాలని, అన్ని రకాల మౌలిక సౌకర్యాలు కల్పించాలని, పాత పెన్షన్ విధానం అమలు చేయాలని, టెట్ సమస్యను పరిష్కరించాలని తీర్మానాలు చేయడం జరిగింది. ఈ సమావేశాలకు దేశం లోని వివిధ రాష్ట్రాల ప్రతినిధులు హాజరుకగా జిల్లా నుండి రాష్ట్ర,జిల్లా ప్రతినిధులుగా శశిరాజ్, జిలకరి రాజేశ్వర్,నవీన్ కుమార్,సుదర్శన్, చంద్రప్రకాష్ జైస్వాల్,ఆర్. రాజేశ్వర్ లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కొమురం భీమ్ వర్ధంతి

**భైంసా రూరల్, సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని గోపాల్ రావ్ పటేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కొమురం భీమ్ వర్ధంతి ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ రఘునాథ్ మాట్లాడుతూ, ఆదివాసి హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసిన వీరుడని, జల్ జంగల్ జమీన్ కోసం ఎన్నో గెరిల్లా పోరాటాలు చేసి ఆదివాసి హక్కుల సాధనకు పోరాటం చేసి తన ప్రాణాలను సైతం పనంగా పెట్టినవారని అన్నారు. తన పోరాటంతో అడవి బిడ్డలకు దారి చూపి అడవి సూర్యుడు అయ్యాడని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు డా.భీమ్రావు, డా.పి జి రెడ్డి, యుల.రవికుమార్, డా.శంకర్, గుంత సుధాకర్, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్తలు ఆరె రాజు, డా.ఓం ప్రకాష్, సంతోష్ కుమార్, కల్పన, నహీదా, దివ్య,రామ్మోహన్, సురేందర్, కిషన్, రాజయ్య, శ్రావణ్య, అర్షియ, వహీద్,ఇర్ఫాన్లు ఇతరులు పాల్గొన్నారు.



# అత్యున్నత వేదికలో పాల్గొననున్న ఎంపీ వంశీకృష్ణ

## ఐరాస సర్వసభ్య సమావేశాలకు ఎంపికైన వంశీ

**మందమర్రి, సూర్య మేజర్ న్యూస్**

ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశాలకు తెలంగాణ రాష్ట్రం నుండి ఏకైక ఎంపీగా పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఎంపికయ్యారు. ఈ మేరకు మంగళవారం నిర్వహించే యునైటెడ్ నేషన్స్ సమావేశాలలో పాల్గొనేందుకు సోమవారం బయలుదేరి వెళ్లారు. ప్రపంచ దేశాల ప్రతినిధులు పాల్గొనే సమావేశంలో భారతదేశం తరఫున పాల్గొంటూ, దేశ అభివృద్ధి, సమానత్వం, సామాజిక న్యాయం వంటి ప్రధాన అంశాలపై చర్చించనున్నారు. ఇప్పటివరకు భారతదేశం తరఫున కొద్ది మంది ఎంపీలకు మాత్రమే ఈ సమావేశాలకు



హాజరు కాగా, అత్యున్నత వేదికపై తెలంగాణ రాష్ట్రం నుండి అందులో పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ కు అవకాశం దక్కడంతో నియోజకవర్గం ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. అలాగే ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ( ఐ ఎన్ సి) పార్టీ తరఫున ఈ అవకాశం లభించిన ఇద్దరిలో గడ్డం వంశీకృష్ణ, కుమారి షెల్జా మాత్రమే ఉండటం విశేషం. ఐక్యరాజ్యసమితి సమావేశాల సందర్భంగా వివిధ దేశాల ప్రతినిధులతో ఆయన పరస్పర చర్చలు జరపనున్నారు. ప్రపంచ స్థాయి అభివృద్ధి కార్యక్రమాలు, సామాజిక సమానత్వం, విద్యా, ఉపాధి అవకాశాల పెంపు వంటి అంశాలపై భారత దృక్కోణాన్ని ఐరాస సర్వసభ్య సమావేశాలలో వంశీ ప్రస్తావించనున్నారు.